అల్వాల్‌లో పర్యటించిన కార్పొరేటర్ శాంతి



పలు ప్రాంతాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్

అల్వాల్: అల్వాల్‌లో మురుగునీటి వ్యవస్థ మూసుకుపోవడంపై కాలనీవాసుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి గురువారం జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. మురుగునీటి వ్యవస్థ మూసుకుపోయిన ప్రాంతాన్ని వెంటనే తొలగించి చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ చారి, శేఖర్, అరుణ్, యాదగిరి, సాజిద్, లింగారెడ్డి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

హెల్ప్ ఏజ్‌కు విద్యార్థుల ఆర్థిక సాయం



రామంతాపూర్: గోకుల్‌నగర్‌లోని బాలభారతి స్కూల్‌లో విద్యార్థులు సేకరించిన రూ.13,400లను స్కూల్ సెక్రటరీ సత్తిరాజు కపిర్తేశ్వర్ హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శుభాంకరకు గురువారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ పాకెట్ మనీని పొదుపు చేసి స్వచ్ఛంద సంస్థకు అందజేయడం ప్రశంసనీయం అన్నారు. ప్రతి విద్యా సంస్థలో విద్యార్థి దశ నుంచే వారిలో పొదుపు గుణాన్ని అలవర్చాలని సూచించారు. హెచ్‌ఎం నాగలక్ష్మీ, పద్మజ, సుశీల, నాగమణి, సరస్వతి, సరిత పాల్గొన్నారు.

భవనంపై నుంచి కిందపడి వ్యక్తి మృతి

మేడిపల్లి: నిర్మాణంలో ఉన్న భవనం పైనుంచి కిందపడి వ్యక్తి మృతి చెందిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన దయానంద్(32), బ్రహ్మం స్నేహితులు. ఐదురోజుల నుంచి బోడుప్పల్ వీరారెడ్డి కాలనీలో నిర్మాణంలో ఉన్న భవనంలో కార్పెంటర్‌గా పనిచేస్తూ అదే భవనంలో ఉంటున్నారు. బుధవారం రాత్రి బ్రహ్మం కింద నిద్రపోతుండగా బిల్డింగ్‌పై దయానంద్ ఫోన్ మాట్లాడుతూ.. ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడు. గురువారం ఉదయం బ్రహ్మం దయానంద్ కోసం వెతుకుతుండగా బిల్డింగ్ వెనుక కిందపడి మృతి చెంది ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని మృత దేహాన్ని గాంధీ మార్చురీకి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలి

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ పఠాన్‌బస్తీ, అన్నపూర్ణ కాలనీలో నూతనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం మల్లాపూర్ విద్యుత్ ఏఈ నాగరాజుకు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నేత నెమలి అనిల్‌కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు. శిథిలావస్థకు చేరిన స్తంభాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, బస్తీబాట కార్యక్రమంలో తమకు విన్నవించారని అన్నారు. మల్లాపూర్ డివిజన్ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, సురేష్‌గౌడ్ ఉన్నారు.

రేషన్ కార్డు ఈకేవైసీ తప్పనిసరి

కాప్రా: కాప్రా మండలంలోని రేషన్ కార్డు లబ్ధిదారులు ప్రతిఒక్కరూ ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని పౌరసరఫరాలశాఖ అధికారులు సూచిస్తున్నారు. రేషన్‌కార్డు లబ్ధిదారులు 5 సంవత్సరాల వయస్సు నిండినవారంతా సమీప ప్రాంతంలోని రేషన్ షాపునకు వెళ్లి ఈ-కేవైసీ చేయించుకోవాలని సూచించారు. కాప్రా మండలంలో మొత్తం 16,596 రేషన్ కార్డులకు 57,343 మంది లబ్ధిదారులున్నారు. 40,093 మంది మాత్రమే ఈ-కేవైసీ పూర్తయ్యిందని అధికారులు చెబుతున్నారు.

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE :: AT SECUNDERABAD
OS NO. 518 / 2021

Between:
State Bank of India, Retail Assets Central Processing Centre -I, SARC Wing, Patny Centre, Secunderabad, Rep. by its Manager ...Plaintiff
And
Mr. Parre Bhupal and another ...Defendants

To
1) **Mr. Parre Bhupal** S/o. Bixpathi, R/o 2-75, Naginenipally, Bommalaramaram, Yadhadri Bhonigir, Pincode-508126. O/o. TSRTC, Ranigunj-I Depo, Hyderabad-500003.
2) **Mr. Pasnoori Venkanna** S/o. Ramulu, R/o 3-29, Mallikarjuna nagar, Modipally, Medchal District
And also at: 5-22, Reddygudem, Mootakondur, Yadhadri Bhonigir-508111. O/o. TSRTC, Ranigunj-I Depo, Hyderabad-500003.

Please take notice that the above named plaintiff instituted the above suit against you both as Defendants for recovery of Rs. 3,73,622-00 Ps You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on **18-09-2025 at 10.30 AM.** In default of your appearance the suit will be heard and decided in your absence.
//By order of the Court.//

D.K. Lakshmi Kumari,
Advocate, Flat no.304, Manikanta Paradise Apart, Dwarakanagar, Phase-II, Uppal, Hyderabad-39.
Counsel for the Plaintiff

నత్తనడకన కొనసాగుతున్న రాంపల్లి చౌరస్తా - ఘట్‌కేసర్ యనంపేట రహదారి విస్తరణ పనులు





నత్తనే నయం!

సాగుతున్న రహదారి విస్తరణ పనులు | ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

తరచూ ప్రమాదాలు జరుగుతున్నా నిర్లక్ష్యం | ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు



కంకర కుప్పలు ఇలా..

కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధి రాంపల్లి చౌరస్తా నుంచి యనంపేట వరకు, రాంపల్లి-చర్లపల్లి వరకు చేపడుతున్న ప్రధాన రహదారుల విస్తరణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. దీంతో ఈ రహదారుల మీదుగా నిత్యం రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు, రాంపల్లి, నాగారం తదితర ప్రాంతాలవాసులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆరు నెలల కాలంలో రహదారి విస్తరణలో భాగంగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు చోటుచేసుకొని నలుగురు మృత్యువాత పడ్డారు. పలువురికి గాయాలయ్యాయి. ఈ నెల 7న రోడ్డు విస్తరణలో భాగంగా రాంపల్లి సత్యనారాయణ కాలనీ సమీపంలో ప్రధాన రహదారిలో కాంట్రాక్టర్ పోసిన కంకర రాళ్ల వల్ల ఓ ద్విచక్రవాహనదారుడు అదుపు తప్పి రోడ్డుపై పడిపోగా వెనుక నుంచి వచ్చిన లారీ చక్రాలు అతడి తలపై నుంచి వెళ్లడంతో అక్కడే మృతి చెందగా మరో వ్యక్తికి గాయాలయ్యాయి. ఇన్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా కాంట్రాక్టర్ మాత్రం రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచడం, కంకర రాళ్లు రహదారిపై రాకుండా చర్యలు చేపట్టడం లేదు. రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న చోట సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం లేదు. రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరిపై ఇప్పటికే నాగారం, రాంపల్లి ప్రాంతాలకు చెందిన స్థానికులు, యువజన సంఘాల నేతలు, పలు పార్టీల నేతలు పెద్ద ఎత్తున ధర్నాలు కూడా చేపట్టినా అధికారులు మాత్రం స్పందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

రూ.254 కోట్ల నిధులతో..

రాత్రి వేళల్లో అయితే వాహనదారులు మరింత ఇబ్బందులు పడాల్సి వస్తోంది. చర్లపల్లిలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన కొత్త రైల్వే టెర్మినల్ ప్రారంభమైన నేపథ్యంలో రాంపల్లి-ఘట్‌కేసర్ ప్రధాన రహదారి, రాంపల్లి-చర్లపల్లి, రాంపల్లి-కరీంగూడ రహదారుల మీదుగా వాహనాల రాకపోకలు పెరిగాయి. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి చర్లపల్లి రైల్వేస్టేషన్‌కు సాఫీగా ప్రయాణికులు చేరుకోవడానికి రాష్ట్రం ప్రభుత్వం ఇక్కడి రహదారులను విస్తరించాలని నిర్ణయించి హెచ్‌ఆర్‌డీసీఎల్ ద్వారా రూ.254 కోట్లు నిధులతో నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 6 రహదారుల విస్తరణ పనులు చేపట్టిన విషయం తెలిసిందే. రాంపల్లి చౌరస్తా నుంచి ఘట్‌కేసర్, యనంపేట వరకు రాంపల్లి- చర్లపల్లి బీఎస్ఎన్ఎల్ వరకు, రాంపల్లి- కరీంగూడ ఓఆర్ఆర్, రాంపల్లి-సాయిగూడెం ఓఆర్ఆర్, దమ్మాయిగూడ రోస్‌గార్డెన్ నుంచి నాగారం వరకు, నాగారం డబుల్‌బెడ్‌రూం నుంచి యంనంపేట్ వరకు రోడ్డు విస్తరణ పనులను చేపడుతోంది.

దాదాపు 8 నెలలు కావొస్తున్నా..

ఈ రహదారుల విస్తరణ పనుల్లో భాగంగా ప్రస్తుతం రాంపల్లి చౌరస్తా నుంచి ఘట్‌కేసర్-యనంపేట వరకు, రాంపల్లి-చర్లపల్లి వరకు రహదారుల విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. పనులు ప్రారంభించి దాదాపు 8 నెలలు కావొస్తున్నా రోడ్డు పనులు మాత్రం ఇంకా జోరందుకోలేదు. రాంపల్లి చౌరస్తా నుంచి యంనంపేట బ్రిడ్జి వరకు పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఇప్పటికీ ఈ రహదారిలో పనులు కొద్ది మేర తవ్వకాలు, మరికొద్దిమేర కంకర వేయడం, మరికొద్ది దూరంలో బీటీ రోడ్డు పూర్తిచేయడం ఇలా కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా చేపట్టడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. చర్లపల్లి నుంచి రాంపల్లి పాత చెరువు వాగు వరకు మాత్రమే రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యాయి. వాగు నుంచి రాంపల్లి వరకు పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

త్వరగా రోడ్డు విస్తరణ పనులు పూర్తిచేయాలి



రాంపల్లి చౌరస్తా-ఘట్‌కేసర్ ప్రధాన రహదారి, రాంపల్లి-చర్లపల్లి ప్రధాన రహదారి విస్తరణ పనులను త్వరగా పూర్తిచేయాలి. నిత్యం వేలాది వాహనాల రాకపోకలు సాగిస్తున్న ఈ రహదారిలో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ పలు జాగ్రత్తలు తీసుకోవాలి. రోడ్డు విస్తరణ పనులను ఇష్టానుసారంగా కాకుండా, నిత్యం రాకపోకలు సాగిస్తున్న వాహనదారులకు ఇబ్బందులు ఎదురవ్వకుండా పనులు పూర్తిచేయాలి. ఈ మేరకు ప్రభుత్వం, అధికారులు చర్యలు చేపట్టాలి.

– కౌకుట్ల చంద్రారెడ్డి, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

గురుపౌర్ణమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే బాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పలు ప్రాంతాల్లో నాయకులు పూజల్లో పాల్గొన్నారు.



హెచ్‌బీకాలనీలో కాంగ్రెస్ ఉప్పల్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి



ఉప్పల్ సరస్వతి కాలనీలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి



సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్‌యాదవ్



సాయినగర్‌లో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



అల్వాల్ డివిజన్ రామ్‌నగర్‌లో పూజల్లో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి



మౌలాలిలో కులవృత్తుల గురువులను సన్మానిస్తున్న బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మంగేష్

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పూజలు

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని సాయినగర్ సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



గౌతంనగర్ సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పూజలు

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి



త్రివేణి పాఠశాలలో ఇన్‌వెస్టిట్యూర్ వేడుకల్లో విద్యార్థులకు బ్యాడ్జీలు అందజేస్తున్న కార్పొరేటర్

అల్వాల్: అల్వాల్ త్రివేణి పాఠశాలలో జరిగిన ఇన్‌వెస్టిట్యూర్ వేడుకల్లో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి హాజరై ఎన్నికైన విద్యార్థి నాయకులకు బ్యాడ్జ్‌లు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. రోజువారీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీఎస్‌వో సుబ్బారావు, సీఆర్‌వో వెంకట్రావు, ప్రిన్సిపల్ సుధా, జాట్ టీమ్ హెడ్ అర్చనఠాకూర్, నాయకులు అరుణ్, లింగారెడ్డి, యాదగిరి, సాజిద్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విరాళం



విరాళాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: ఓల్డ్ మల్కాజిగిరిలో ఇటీవల పునర్నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి రూ.5 లక్షల నగదు విరాళంగా అందజేశారు. ఈవో వెంకన్న, చింతల మల్లేష్‌యాదవ్, మండల రాధాకృష్ణయాదవ్, నాగరాజు, విజయ్ కుమార్, జగదీష్‌గౌడ్, వెంకన్న పాల్గొన్నారు.

ముంపు సమస్యకు పరిష్కారం

బాక్స్‌డ్రైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

గౌతంనగర్: డివిజన్ పరిధిలోని రాజశ్రీనివాస్‌నగర్‌లో రూ.1.3 కోట్లతో చేపట్టనున్న బాక్స్‌డ్రైన్ పనులను గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్ద కాలంగా మిర్జాలగూడ, వెంకటాద్రి నగర్, రాజానగర్, రాజశ్రీనివాసనగర్ ప్రాంతాల్లో వర్షాకాలంలో తరచూ ముంపు సమస్య నివారణకు బాక్స్‌డ్రైన్ పనులు చేపట్టామన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించి సకాలంలో పూర్తి చేసి అందుబాటులో తేవాలన్నారు. కార్యక్రమంలో సర్కిల్ అధికారులు లౌక్య, దివ్యజ్యోతి, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, నాయకులు బద్దం పరుశురాంరెడ్డి, జేఏసీ వెంకన్న, మురుగేష్, చిన్నయాదవ్, మేకల రాముయాదవ్, హేమంత్ పాటిల్, కాలనీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రాజశ్రీనివాస్‌నగర్‌లో బాక్స్ డ్రైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

నాచారం మహంకాళి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

నూతన కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

మల్లాపూర్: నాచారం మహంకాళి దేవాలయం అభివృద్ధికి నూతనంగా ఎన్నికైనా చైర్మన్, ధర్మకర్తలు బాధ్యతతో కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి కోరారు. మహంకాళి సహిత కాశీశ్వరస్వామి దేవాలయం ఎండోమెంట్ ప్రభుత్వ సహకారంతో నూతన చైర్మన్, పాలకవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. అనంతరం మందముల పరమేశ్వర్‌రెడ్డి వారిని సత్కరించారు. ఆలయ చైర్మన్‌గా మెతుకు శ్రీనివాస్‌రెడ్డి, ధర్మకర్తలు నెమలికొండ సునీల్‌రెడ్డి, టీహెచ్.బాలరాజు, కృష్ణ యాదవ్, ఉమా, రాకేష్, నర్సింగ్‌రావు, శ్రీమంతు గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఈవో వెంకన్న, కాంగ్రెస్ నాచారం డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, వీఎస్ ప్రకాష్‌రెడ్డి, చెన్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, రాజు, మహేష్‌యాదవ్, క్రాంతికుమార్, లీల, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.



చైర్మన్, ధర్మకర్తలను సత్కరిస్తున్న మందముల పరమేశ్వర్‌రెడ్డి

పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించాలి

మల్కాజిగిరి: ప్రజల ఆరోగ్యంలో కీలకంగా వ్యవహరించే పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రజలు గుర్తించాలని మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ల కార్పొరేటర్లు శ్రవణ్, ప్రేమ్‌కుమార్ అన్నారు. డివిజన్ల పరిధిలో పనిచేసే కార్మికులకు వ్యక్తిగత ఆరోగ్య భద్రత కిట్స్‌ను గురువారం అందజేశారు. కార్పొరేటర్లు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో వారి సేవలు వెలకట్టలేమన్నారు. ప్రజలు సహకరించి చెత్తా చెదారాన్ని చెత్తఆటో కార్మికులకు అందజేయాలని, బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దన్నారు. కార్యక్రమంలో ఏఎమ్‌హెచ్‌ఓ డాక్టర్ మంజుల, శానిటరీ సూపర్‌వైజర్ చింత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికను అభివృద్ధి చేయాలని వినతి

మౌలాలి: మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్‌నగర్ శ్మశానవాటికలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని కోరుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని షఫీనగర్ కాలనీవాసులు కలిశారు. మౌలాలికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గద్వాల వంశీ ముదిరాజ్ ఆధ్వర్యంలో షఫీనగర్ కాలనీవాసులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. హనుమాన్‌నగర్‌లోని శ్మశానవాటికను అభివృద్ధి చేయడానికి పలుమార్లు ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే జోనల్ కమిషనర్ రవికిరణ్ దృష్టికి తీసుకెళ్లి శ్మశానవాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. షఫీనగర్ వాసులకు త్వరలో శ్మశానవాటిక పనులు ప్రారంభించి అందుబాటులోకి వచ్చేవిధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎండీ ఉస్మాన్, మారుతిప్రసాద్, దుర్గేష్, స్వామి, జంగయ్య, కాలనీవాసులు కిరణ్‌కుమార్, పింటు, విజయ్, విజయలక్ష్మి, లక్ష్మి, సర్వస్వతి, లలిత, సంగీత, శివమ్మ ఉన్నారు.



శ్మశానవాటికలో అభివృద్ధి పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యేను కోరుతున్న షఫీనగర్ కాలనీవాసులు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్: ఉప్పల్ ఫీడర్ 11కేవీ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు లక్ష్మారెడ్డి కాలనీ, రాఘవేంద్రానగర్ కాలనీ, సూర్యానగర్ కాలనీ, హనుమ సాయినగర్ కాలనీ, సరస్వతి నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ కిరణ్ కుమార్‌రెడ్డి తెలిపారు. 11కేవీ ప్రశాంత్‌నగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శాంతినగర్, బాలాజీ నర్సింగ్ హోమ్, ర్యాంకర్ స్కూల్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

మరమ్మతుల కారణంగా..

బోడుప్పల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు కాలనీల్లో కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వినయ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 10 నుంచి 1 గంట వరకు అంబేడ్కర్‌నగర్, దేవేందర్‌నగర్, రాజీవ్‌నగర్, గౌతమినగర్, జ్యోతినగర్, గణేష్‌నగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అలాగే మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బాలాజీహిల్స్, నవోదయ కాలనీ, సూర్యహిల్స్, రాజశేఖర్ కాలనీల్లో సరఫరా ఉండదన్నారు.

పాశం సత్తయ్య కాలనీ విద్యుత్ ఫీడర్‌లో..

రామంతాపూర్: విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పాశం సత్తయ్య కాలనీ విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శుక్రవారం పీఎస్ కాలనీ మధురానగర్, శ్రీనివాసపురం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని అందుకు ప్రజలు సహకరించాలని సబ్ స్టేషన్ ఏఈ లావణ్య కోరారు.

మల్లాపూర్ నోమా సబ్‌స్టేషన్ పరిధిలో..

మల్లాపూర్: 33/11 కేవీ మల్లాపూర్ నోమా సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ నర్సింహనగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. దీంతో నర్సింహనగర్, శివహోటల్, అన్నపూర్ణ కాలనీ, ఎన్టీఆర్‌నగర్, శాంతినగర్, మీర్‌పేట్ సాయిగార్డెన్ ఏరియాలో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

వెంకటనాయినగర్ ఫీడర్ పరిధిలో..

మేడిపల్లి: 11కేవీ వెంకటనాయినగర్ ఫీడర్ పరిధిలో పీఎంఐ వర్క్స్ పనుల మరమ్మతుల కారణంగా 33/11చెంగిచెర్ల సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వెంకటసాయి నగర్, క్రిష్ణానగర్, ప్రీవిలేజ్, సాయిరెసిడెన్సీ, ఎంఎల్ఆర్ కాలనీ, శివగణేష్ నగర్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ హరినాథ్ సగ్గ ఒక ప్రకటనలో తెలిపారు.

చెంగిచెర్ల సబ్‌స్టేషన్ పరిధిలో..

11కేవీ మైవిల్లాస్ ఫీడర్ పరిధిలో పీఎంఐ వర్క్స్ మరమతుల కారణంగా 33/11 కేవీ చెంగిచెర్ల సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు మైవిల్లాస్, రామకృష్ణా నగర్, అరవింద ఎన్‌క్లేవ్, కమశానగర్, అక్షయ ఎన్‌క్లేవ్, కాకతీయ కాలనీ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

ప్రతాప్‌సింగారం సబ్‌స్టేషన్ పరిధిలో..

11కేవీ ప్రతాప్ సింగారం ఫీడర్ పరిధిలో పియంఐ వర్క్స్ మరమ్మతుల కారణంగా 33/11 కేవీ ప్రతాప్‌సింగారం సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10 గంటల మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రతాప్‌సింగారం విలేజ్, తేజశ్రీహోమ్స్, గణేష్‌నగర్, మహంకాళి కాలనీ, గౌరెల్లి రోడ్డులో కరెంటు నిలిపివేయబడుతుంది.

మరమ్మతుల కారణంగా..

11కేవీ పర్వతాపూర్ ఫీడర్ పరిధిలో పియంఐ వర్క్స్ మరమ్మతుల కారణంగా 33/11 కేవీ ప్రతాప్‌సింగారం సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు శ్రీనివాస హిల్స్, లక్ష్మీనగర్, మహారాజా స్పోర్ట్స్, గాంధీనగర్, లక్ష్మీనర్సింహ టెంపుల్ ఏరియా, రాంనగర్, భవానీ నగర్, మల్లికార్జున నగర్, రాఘవేంద్ర నగర్, పర్వతాపూర్ విలేజ్, గోకుల్ నగర్, బాలాజీ ఎన్‌క్లేవ్ కాలనీలలో కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సత్యనారాయణరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE :: AT SECUNDERABAD
OS NO. 121 / 2019

Between:
State Bank of India, Retail Assets Central Processing Centre -I, SARC Wing, Patny Centre, Secunderabad, Rep. by its Manager ...Plaintiff
And
Mr. Arepally Sidhartha and another ... Defendants

To
1) **Mr. Arepally Sidhartha** S/o. Arepally Rajender, R/o Flat No.304, Sri Sai Residency, S.V Officers Colony, R.K Puram, Secunderabad-56.
2) **Mr. Arepally Rajender** R/o. Flat No. 304, Sri Sai Residency, S.V Officers Colony, R.K Puram, Secunderabad-56.

Please take notice that the above named plaintiff instituted the above suit against both of you as Defendants for recovery of **Rs.2,36,749.00** Ps You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on **21-08-2025 at 10.30 AM.** In default of your appearance the suit will be heard and decided in your absence.
//By order of the Court.//

D.K. Lakshmi Kumari,
Advocate, Flat no.304, Manikanta Paradise Apart, Dwarakanagar, Phase-II, Uppal, Hyderabad-39.
Counsel for the Plaintiff

PUBLIC NOTICE

The General Public is hereby informed that my Client Smt. N. Lakshmi Kumari W/o N. Vishnu Mohan resident of H.No. 2-50, NHR Complex, SF2, Malkajgiri, Hyderabad-500047, Telangana, lost the original title deed document no. 8458/1987, SRO Uppal dt:30- 11-1987, relating to Plot No. 131, Survey No. 1, admeasuring 200 Sq. Yards situated at Hanuman Nagar, Ismailkhanguda Village, Ghatkesar Mandal, Ranga Reddy District, now Medchal- Malkajgiri, boundaries North Plot no :132, South Plot no:130, East Plot no.136. West :25 wide road, during the house shifting at the above mentioned malkajgiri address. The General Public is hereby cautioned not to deal in respect of the said lost documents in any manner with any third party.

Sd/- **N. SREEMANTH KUMAR,**
Advocate
Flat No.401, Plot No. 48, 49,
Venkat Laxmi Residency,
Road Number 4, Sagar Hills,
Hari Puri Colony, R.R Dist., Hyderabad,
Pin 500035. Cell: 8978994923